
# జనవాహిణి




ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 సంచిక :83 | శనివారం 20 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-

# అదిగో.. బాల రాముడు!





- చేతిలో బంగారు ధనస్సుతో ఉన్న బాల రాముడి విగ్రహం.
- పద్మపీఠంపై ముగ్ధమనోహర రూపం
- ప్రాణప్రతిష్ఠకు ముందే 4.25 అడుగుల
- ఎత్తైన బాలరాముని దివ్య దర్శనం
- అయోధ్యకు తరలివస్తున్న భక్తులు

వివరాలు 2లో..

అయోధ్య, జనవరి 19: అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు మూడు రోజులు ముందే బాల రాముడి విగ్రహం తొలి చిత్రం శుక్రవారం వెలుగు చూసింది. కృష్ణశిలపై చెక్కిన రాముడి విగ్రహం ముగ్ధమనోహరంగా ఉండి అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహంలో శ్రీరాముడు పద్మపీఠంపై చిరునవ్వులు చిందిస్తూ, చేతిలో బంగారు విల్లు, బాణం పట్టుకొని ఉన్న ఐదేళ్ల బాలుడి రూపంలో దర్శనమిస్తున్నారు. ఆలయంలో ప్రతిష్ఠించాల్సిన విగ్రహాన్ని గురువారం వేకువజామున గర్భగుడిలోకి ప్రవేశపెట్టారు. మైసూరుకు చెందిన శిల్పి

## అడవి బిడ్డలు అడవికే పరిమితమా?

### వారి భూముల్ని బీజేపీ లాక్కుంటోంది: రాహుల్




మజులి, జనవరి 19: గిరిజనులకు విద్య, ఇతర అవకాశాలను దూరం చేసి అడవులకే పరిమితం చేయాలని బీజేపీ చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోం రాష్ట్రంలో భారత్ జోడో న్యాయ్‌యాత్ర రెండో రోజు గిరిజన ప్రాంతం మజులిలో శుక్రవారం సాగింది. ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... వనరుల మీద ఆదివాసీల హక్కులను కాంగ్రెస్ గుర్తిస్తుందన్నారు. "మేం మిమ్మల్ని ఆదివాసీలని పిలుస్తున్నాం..

వివరాలు 2లో..

## ప్రాజెక్టుల అప్పగింతకు తెలుగు రాష్ట్రాలు అంగీకరించాయి!

వారంలో లాంఛనాలు.. నెలలో అప్పగించాలి
సమావేశం మినిట్స్ విడుదల చేసిన కేంద్రం
బోర్డు అంగీకరిస్తేనే ప్రాజెక్టుపైకి అధికారులను అనుమతించాలని సీఆర్‌పీఎఫ్‌కు ఆదేశాలు
పురోగతిపై 15 రోజుల్లో మరోసారి భేటీ
ప్రాజెక్టుల అప్పగింతకు తెలుగు రాష్ట్రాలు ఓకే!
సమావేశం మినిట్స్ విడుదల చేసిన కేంద్రం

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ పాలనలో ప్రజాధనం దుర్వినియోగం

వివరాలు 2లో..



## మూసీ అభివృద్ధికి బ్రిటన్ సహకారం



- మూసీ అభివృద్ధికి బ్రిటన్ సహకారం
- స్థానికులకు అధిక లబ్ధితోనే ప్రాజెక్టు సక్సెస్..
- నదిలో నిరంతరం నీరుండేలా చూడండి
- పొడవునా అభివృద్ధికి ప్రాధాన్యమివ్వండి..
- రేవంత్‌కు థేమ్స్ పాలక మండలి సలహా
- మూడేళ్లలో 55 కి.మీ. సుందరీకరిస్తాం.
- విజన్ 2050లో భాగంగా చేపడుతున్నాం వివరించిన సీఎం రేవంత్‌రెడ్డి..
- పర్యటనలో రేవంత్ వెంటే మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్

వివరాలు 2లో..

హైదరాబాద్, జనవరి 19 : హైదరాబాద్ నగరం మధ్యలో ప్రవహిస్తున్న మూసీ నదిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో తమవంతు సహకారం అందిస్తామని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## భారత్ అభివృద్ధికి సహకరించండి

### గ్లోబల్ ఇన్వెస్టర్లకు ప్రధాని పిలుపు
### ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభం

బెంగళూరు, చెన్నై, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన వృద్ధి సాధించాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. దేశంలో అన్ని రంగాలకూ అనువైన వాతావరణం ఉందని స్పష్టంచేశారు. బెంగళూరులో శుక్రవారం ఆయన బోయింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఇండియా ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు.

వివరాలు 2లో..



# అదిగో.. బాల రాముడు!

అయోధ్య, జనవరి 19: అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు మూడు రోజులు ముందే బాల రాముడి విగ్రహం తొలి చిత్రం శుక్రవారం వెలుగు చూసింది. కృష్ణశిలపై చెక్కిన రాముడి విగ్రహం ముగ్ధమనోహరంగా ఉండి అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహంలో శ్రీరాముడు పద్మపీఠంపై చిరునవ్వులు చిందిస్తూ, చేతిలో బంగారు విల్లు, బాణం పట్టుకొని ఉన్న ఐదేళ్ల బాలుడి రూపంలో దర్శనమిస్తున్నారు. ఆలయంలో ప్రతిష్ఠించాల్సిన విగ్రహాన్ని గురువారం వేకువజామున గర్భగుడిలోకి ప్రవేశపెట్టారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన 51 అంగుళాల విగ్రహాన్ని పవిత్ర జలాలతో అభిషేకించి ఆసనంపైకి చేర్చారు. సోమవారం ప్రాణప్రతిష్ఠ నిర్వహించనున్న నేపథ్యంలో ట్రస్టు అధికారులు ముందుగా తెల్లటి వస్త్రం కప్పి ఉన్న విగ్రహాన్ని గర్భగుడిలో ఉంచుతున్న ఫొటోలను గురువారం విడుదల చేశారు. విగ్రహం కళ్లు పసుపు వస్త్రంతో కప్పి ఉన్న మరో ఫొటో శుక్రవారం ఉదయం బయటకు వచ్చింది. అయితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి రాముడి చేతిలో బంగారు విల్లు, బాణం ఉన్న ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, ప్రాణప్రతిష్ఠలో వినియోగించడానికి మహారాష్ట్రలోని అమరావతి నుంచి అయోధ్యకు 500 కిలోల కుంకుమను కానుకగా పంపారు. కర్ణాటకలోని హంపి ప్రాంతంలో ఉన్న హనుమంతుడి జన్మస్థలం కిష్కింధ నుంచి ప్రత్యేక రథం అయోధ్యకు చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలను సందర్శిస్తూ, అయోధ్యకు చేరేముందు ఈ రథాన్ని నేపాల్‌లోని సీతా మాత జన్మస్థలమైన జనక్‌పూర్‌కు తీసుకెళ్లారు. భక్తుల సందర్శనార్థం ఈ రథాన్ని సరయూ నది ఒడ్డున నిలిపి ఉంచారు.

దారులన్నీ అయోధ్యకే

అందరి గమ్యం ఒకటే... దారులన్నీ అయోధ్యకే... ఎముకలు కొరికే చలి కూడా వారిని అడ్డుకోలేకపోతోంది. 22న జరిగే బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను కనులారా వీక్షించి తరలించడానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు వెల్లువలా తరలి వస్తున్నారు. వందలాది కిలోమీటర్ల దూరాన్ని కొందరు కాలి నడకన అధిగమిస్తుండగా, మరికొందరు సైకిళ్లపైనా, ఇంకొందరు స్కేటింగ్ చేసుకుంటూ అయోధ్య దిశగా ముందుకు సాగుతున్నారు. రాముడిపై ఉన్న అచంచల విశ్వాసంతో ఈ చరిత్రాత్మక ఘట్టంలో తాము కూడా భాగం కావాలని ఉవ్విళ్లూరుతున్నారు. బిహార్‌లోని మాథేపురా జిల్లాకు చెందిన నితీశ్ కుమార్(21) సైకిల్‌పై 615 కిలోమీటర్లు ప్రయాణించి అయోధ్యకు చేరుకున్నారు. గిన్నిస్ బుక్‌లో లాంగెస్ట్ డ్యాన్స్ మారథాన్ (124 గంటలు) రికార్డును సొంతం చేసుకున్న సోనీ చౌరాసియా ఆహ్వానితుల్లో ఒకరు. ఆమె వారాణసీ నుంచి స్కేటింగ్ చేస్తూ అయోధ్యకు వెళ్తున్నారు. హిందూ ముస్లింల ఐక్యత సందేశాన్ని వ్యాప్తి చేసే లక్ష్యంతో ముంబైకి చెందిన షబ్నమ్ షేక్ అయోధ్యకు కాలినడకన వస్తున్నారు. మహాత్మా గాంధీ వేషధారణలో కర్ణాటకలోని కరాకిట్టి ప్రాంతానికి చెందిన ముత్నా తిర్లాపుర 2000 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి అయోధ్యకు చేరుకున్నారు.

రామయ్యకు కానుకల వెల్లువ

అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన ముహూర్తం ముంచుకొస్తున్న వేళ రామయ్యకు కానుకలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 22న జరగబోయే వేడుకకు కనౌజ్ నుంచి వివిధ రకాల అత్తరులు, అమరావతి నుంచి 500 కిలోల కుంకుమ, ఢిల్లీ నుంచి రామాలయాల్లో సేకరించిన ధాన్యం అయోధ్యకు చేరుకున్నాయి. ఇవేకాకుండా 108 అడుగుల అగరుబత్తీ, 2,100 కిలోల గంట, 1,100 కిలోల భారీ దీపం, బంగారు పాదుకలు, పది అడుగుల తాళం, ఏకకాలంలో 8దేశాల సమయాన్ని సూచించే గడియారం ట్రస్టుకు అందాయి. సీతమ్మ జన్మస్థలం నేపాల్‌లోని జనక్‌పూర్ ధామ్ నుంచి వెండి పాదరక్షలు, ఆభరణాలు, వస్త్రాలతో పాటు 3వేలకు పైగా బహుమతులు కాన్వాయ్‌గా వచ్చాయి. శ్రీలంక ప్రతినిధి బృందం అశోకవాటిక నుంచి ప్రత్యేక కానుక తీసుకొచ్చింది. ఉజ్జయిని మహాకాలేశ్వర్ ఆలయం నుంచి 5లక్షల లడ్డూలతో కూడిన ట్రక్ శుక్రవారం అయోధ్యకు బయల్దేరింది. మధురలోని శ్రీకృష్ణ జన్మస్థాన్ నుంచి 200 కిలోల లడ్డూలు, తిరుమల శ్రీవారి ఆలయం నుంచి లక్ష లడ్డూలు పంపారు. భక్తుల కోసం 7వేల కిలోల రామ్ హల్వాను తయారు చేయనున్నట్లు నాగపూర్‌కు చెందిన చెఫ్ విష్ణు మనోహర్ ప్రకటించారు. రాముడికి బంగారు పూతపూసిన పాదరక్షలను సమర్పించడానికి హైదరాబాద్‌కు చెందిన 64ఏళ్ల చల్లా శ్రీనివాస శాస్త్రి 8వేల కిలోమీటర్లు నడిచి అయోధ్యకు చేరుకున్నారు.

అంతా రామమయం!

రామాలయ ప్రతిష్ఠకు ముందు.. అయోధ్య మొత్తం రామమయమైంది. మొబైల్ ఫోన్ల కాలర్ ట్యూన్స్, రింగ్ టోన్లు, సోషల్ మీడియాలో శ్రీరాముడి పేరు మార్మోగిపోతోంది. అయోధ్య వీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. మరోవైపు, రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు అయోధ్య జిల్లా, నగరంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బెడ్లను రిజర్వ్ చేసి ఉంచారు. అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో ఎయిమ్స్ నిపుణులు స్థానిక ఆరోగ్య సంస్థల సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ నెల 22న జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే వారికోసం ఈ బెడ్లను రిజర్వ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా సుమారు 7 వేల మంది అతిథులను ఆహ్వానించారు. కాగా, అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఉత్తరప్రదేశ్ జైళ్లలోని ఖైదీలకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూపించనున్నారు.

శుక్రవారం సాయంత్రం దీప కాంతులతో వెలిగిపోతున్న అయోధ్య రామాలయం

భద్రతా వలయంలో అయోధ్య..

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణపత్రిష్ఠకు సమయం దగ్గర పడడం, ఆలయ అధికారులకు ఇటీవలే ఓ బెదిరింపు కాల్ రావడంతో.. అధికారులు అప్రమత్తమయ్యారు. భద్రత ఉల్లంఘన జరిగినట్టు కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుంచి సమాచారం అందడంతో.. భద్రతను కట్టుదిట్టం చేసి అయోధ్య మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అయోధ్య నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో 12 వేల మంది పోలీస్ సిబ్బందిని మోహరించారు. బెదిరింపుల నేపథ్యంలో భద్రతను పర్యవేక్షించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని వినియోగిస్తున్నారు. 'అయోధ్యలో మొత్తం 10వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఫేస్ రికగ్నిషన్ కోసం ఏఐని ఉపయోగిస్తున్నాం' అని ప్రశాంత్ కుమార్ చెప్పారు.

# మూసీ అభివృద్ధికి బ్రిటన్ సహకారం



హైదరాబాద్, జనవరి 19 పర్యటనలో భాగంగా రేవంత్ లండన్ పర్యాటకంలో కీలకమైన థేమ్స్ నదిని సందర్శించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. థేమ్స్ నదీ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో సుమారు మూడు గంటల పాటు రేవంత్ చర్చలు జరిపారు. దశాబ్దాలుగా థేమ్స్ నదీ తీరం వెంట చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అక్కడి కార్పొరేట్ ఎఫైర్స్ డైరెక్టర్ సియాన్ పోస్టర్, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లివీ ముఖ్యమంత్రికి వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, ఇబ్బందులు, వాటి పరిష్కారాలు, సాంకేతిక సమస్యలు, ఖర్చు, భాగస్వాములైన సంస్థలు, అందంగా తీర్చిదిద్దేందుకు అనుసరించిన అత్యుత్తమ విధానాలను ముఖ్యమంత్రితో చర్చించారు.

మూసీకి పూర్వ వైభవం

నదులు, సరస్సులున్న నగరాలు చారిత్రకంగా అభివృద్ధి చెందాయని, హైదరాబాద్ కూడా అలాంటి ప్రత్యేకత కలిగినదేనని లండన్ అధికారులు రేవంత్‌కు వివరించారు. మూసీ, హుస్సేన్‌సాగర్, ఉస్మాన్ సాగర్‌లను ఆధారంగా చేసుకొని హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా మూసీకి మంచి నీటితో పూర్వ వైభవం తీసుకువస్తే నదులు, సరస్సులతో హైదరాబాద్ మరింత అందంగా, శక్తివంతంగా తయారవుతుందని రేవంత్ తన విజన్‌ను థేమ్స్ పాలక మండలికి వివరించారు. తన విజన్ 2050లో భాగంగా చేపట్టే మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టు రూపకల్పనపై లండన్ అధికారులతో చర్చించారు. లండన్‌లోని థేమ్స్ నది విషయంలో నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు థేమ్స్ పాలక వర్గం తెలిపింది. నదీ జలాలను సుస్థిరంగా ఉంచాలని, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే రెవెన్యూ మోడల్‌ను అనుసరించాలని రేవంత్‌కు సూచించింది. ప్రపంచ వ్యాప్తంగా రూపుదిద్దుకుంటున్న కొత్త విధానాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రాజెక్టు నిర్వహణపై నిరంతర దృష్టి పెట్టాలని చెప్పింది. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ప్రాథమికంగా చర్చించిన అంశాలను రేవంత్‌రెడ్డి లండన్ అధికారులకు వివరించారు. మూడేళ్లలో మూసీ నదీ పరీవాహక ప్రాంతంలో తొలిదశలో 55 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయాలని ప్రతిపాదించామని చెప్పారు. ప్రాజెక్టులో భాగంగా ఎమ్యూజ్‌మెంట్ పార్క్, జలపాతాలు, జల క్రీడలు, వీధి వ్యాపారులు, వాణిజ్య ప్రాంతం దుకాణ సముదాయాలు ఉంటాయని చెప్పారు.

## భారత్ అభివృద్ధికి సహకరించండి

బెంగళూరు, చెన్నై, జనవరి 19 వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా మెరుగైన వృద్ధి సాధించాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. దేశంలో అన్ని రంగాలకూ అనువైన వాతావరణం ఉందని స్పష్టంచేశారు. బెంగళూరులో శుక్రవారం ఆయన బోయింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఇండియా ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అమెరికా వెలుపల తొలిసారి బోయింగ్ అతిపెద్ద ఏరోస్పేస్ ఇంజనీరింగ్ సదుపాయాన్ని బెంగళూరులో ఏర్పాటు చేసింది. మహిళా సాధికారతే ధ్యేయంగా ఈ కార్యక్రమానికి 'బోయింగ్ సుకన్య' అని పేరు పెట్టారు. కాగా, యువశక్తి ద్వారానే నవ్యభారతం సాధ్యమవుతుందని, ఆ దిశగా యువకుల్లో క్రీడాస్ఫూర్తిని నింపేలా దేశమంతటా 'ఖేలో ఇండియా' పోటీలను అట్టహాసంగా నిర్వహిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో శుక్రవారం సాయంత్రం ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను మోదీ లాంఛనంగా ప్రారంభించారు.



## అడవి బిడ్డలు అడవికే పరిమితమా?



మజులి, జనవరి 19: ... వనరుల మీద ఆదివాసీల హక్కులను కాంగ్రెస్ గుర్తిస్తుందన్నారు. "మేం మిమ్మల్ని ఆదివాసీలని పిలుస్తున్నాం... అంటే తొలి నివాసులని అర్థం... బీజేపీ మిమ్మల్ని వనవాసి అంటోంది... అంటే అడవుల్లో నివసించేవారని అర్థం.." అని వివరించారు. అసోం రాష్ట్ర ప్రభుత్వానికి మీ పిల్లలు పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకు వెళ్లి చదువుకోవడం, ఇంగ్లీషు నేర్చుకోవడం, వ్యాపారాలు చేయడం ఇష్టం లేదని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా గిరిజనుల భూములను బీజేపీ ప్రభుత్వాలు లాక్కుంటున్నాయని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రాన్ని బీజేపీ మంటల్లో పెట్టిందన్నారు. నెలల తరబడి ఆ రాష్ట్రంలో ప్రజల మ?ధ్య యుద్ధం సాగుతోందన్నారు. ఒకరినొకరు చంపుకొంటున్నారు... అయినా ఈ దేశ ప్రధాన మంత్రి ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదన్నారు. నాగాలాండ్‌లో తొమ్మిదేళ్ల క్రితం చేసుకున్నఒప్పందం ప్రధాని నేటికీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఇదిలా ఉండగా, అసోంలో భారత్ జోడో న్యాయ్‌యాత్రకు ఎక్కడా లేని అంతరాయాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ మండిపడ్డారు. మొదటి యాత్ర బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సాగినప్పుడు ఇటువంటి పరిస్థితి ఎదురు కాలేదన్నారు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ కాంగ్రెసకు అంతగా ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

## ప్రాజెక్టుల అప్పగింతకు తెలుగు రాష్ట్రాలు అంగీకరించాయి!



హైదరాబాద్, జనవరి 19 : కృష్ణా బోర్డుకు ఏ ప్రాజెక్టునూ అప్పగించేందుకు తాము అంగీకరించలేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండగా.. కేంద్రం మాత్రం రెండు తెలుగు రాష్ట్రాలూ ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించాయని అంటోం ది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుతోపాటు 15 కాంపోనెంట్లను అప్పగించేందుకు ఈ నెల 17న జరిగిన సమావేశంలో అంగీకారం తెలిపాయని ప్రకటించింది. ఈ మేరకు ఆ సమావేశం తాలూకు మినిట్స్‌ను కేంద్ర జలశక్తి శాఖ శుక్రవారం విడుదల చేసింది. ఈ మినిట్స్ ప్రకారం.. కృష్ణా జలాలు/ప్రాజెక్టుల సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి, ప్రాజెక్టులను తటస్థంగా ఉన్న కృష్ణాబోర్డుకు అప్పగించడానికి రెండు రాష్ట్రాలు అంగీకరించాయని కేంద్రం పేర్కొం ది. రెండు రాష్ట్రాలతోపాటు కృష్ణాబోర్డుకు చెందిన అధికారులు వారం రోజుల్లో చర్చించుకొని, ప్రాజెక్టుల అప్పగింతకు నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని, నెలరోజుల్లోగా ప్రాజెక్టులను అప్పగించాలని ఆదేశించింది. ప్రాజెక్టుల కట్టలతోపాటు కాంపోనెంట్లపై సీఆర్‌పీఎఫ్ బలగాలు గట్టిగా నిఘా ఉంచాలని, తెలుగు రాష్ట్రా ల అధికారులను ప్రాజెక్టులపైకి కృష్ణా బోర్డు అనుమతి తీసుకున్న తర్వాతే అనుమతించాలని తెలిపింది. ప్రాజెక్టుల అప్పగింత పురోగతిపై 15 రోజుల్లో మరోమారు సమావేశం ఉంటుందని పేర్కొంది.

## బీఆర్‌ఎస్ పాలనలో ప్రజాధనం దుర్వినియోగం

సీతారామ ప్రాజెక్టు భారీ కుంభకోణమని.. స్వతంత్ర భారతదేశంలో ఇంతటి భారీ కుంభకోణం చూడలేదని.. ఈ ప్రాజెక్టులో వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

పాలనలో ప్రజాధనం దుర్వినియోగంహైదరాబాద్: సీతారామ ప్రాజెక్టు భారీ కుంభకోణమని.. స్వతంత్ర భారతదేశంలో ఇంతటి భారీ కుంభకోణం చూడలేదని.. ఈ ప్రాజెక్టులో వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుపై అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ అబద్ధాలు చెప్పారన్నారు. 2014లో మరో 14 వందల కోట్లు ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజెక్టును.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న పూర్తి కాలేదని.. 7500 కోట్లు అదనంగా ఖర్చు చేశారన్నారు. 3లక్షలకు పైగా ఆయకట్టుకు నీళ్లు అప్పుడే వచ్చేది...కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 18వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. రెండు, మూడు రోజుల్లో సీతారామ సాగర్ ప్రాజెక్టును మంత్రుల బృందంతో కలిసి పరిశీలిస్తామని చెప్పారు. రోజు రోజుకూ ఈ ప్రాజెక్టుపై ఆరోపణలు వస్తునే ఉన్నాయన్నారు. ప్రభుత్వం కేబినెట్‌లో చర్చించి వీటిపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నీటి కేటాయింపుల్లో ఒక్క చుక్క తెలంగాణకు తీసుకురాలేదని మండిపడ్డారు.

# బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు సమావేశంలో పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు జనవరి 19 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**–బీ

తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీని అందిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆశీర్వాదం, కార్యకర్తల కృషి, ప్రజల నమ్మకంతో పటాన్చెరు నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని సాధించామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్లు, కార్పోరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు సమావేశానికి హాజరయ్యారు.




# సంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షురాలు గా గోదావరి





**ఘనంగా సన్మానించిన సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు**

**పటాన్చెరు జనవరి 19 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

బీతెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షరాలు గా ఎన్నికైన గోదావరి అంజి రెడ్డి ని సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం నా మీద నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం సాయి నగర్ కాలనీలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, సంగారెడ్డి కన్వీనర్ పోచారం రాములు, జహీరాబాద్ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, నారాయణఖేడ్ కన్వీనర్ రజనీకాంత్, ఆందోల్ కన్వీనర్ చంద్రశేఖర్, బిజెపి సీనియర్ నాయకులు అనంతరావు కులకర్ణి, వంగేటి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యరావు, సంగారెడ్డి సంగారెడ్డి యువ మోచా అధ్యక్షులు పవన్, కౌన్సిలర్ నాగరాజు, వాసు, పటాన్చెరు టౌన్ అధ్యక్షులు నరేష్, భారతి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు నందా రెడ్డి, మాజీ సూపరిడెంట్ డాక్టర్ రాజు గౌడ్, మల్లేష్, వెంకటేష్, సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోచ



మాజీ అధ్యక్షులు కిష్టయ్య, లక్ష్మణ్, రామచంద్రపురం పట్టణ యువమోచా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, రామచంద్రపురం పట్టణ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బసమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, కనకరాజు, రాములు, భూపాల్ రెడ్డి, రాజు, జైపాల్ రెడ్డి, పెంట రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, మహేష్, చిలుకా రాము, కృష్ణారెడ్డి, రామచంద్రపురం పట్టణ ప్రధాన కార్యదర్శి బలరాం, సాయికృష్ణ, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కరసేవకులకు గౌరవ సత్కారం



**బండి ఆత్మకూర్. జనవరి 19. జనవాహిణి న్యూస్.**

బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామం తిరుమలపల్లె వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం వద్ద ఈరోజు శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరసేవకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో బండి ఆత్మకూరు మండలం, గడివేముల మండలం, వెలుగోడు మండలాల నుంచి ప్రతి గ్రామంలో ప్రతి హిందూ గృహమునకు శ్రీ బాల రాముని ప్రతిష్ట ఆహ్వాన పత్రములను అక్షితలను వితరణ చేసిన శ్రీ రాముని కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి తీసుకెళ్లిన రామ భక్తుల అనుభవాలు చెబుతూ అక్షితలు ఆహ్వానములు తమ గ్రామాలలో మంగళ వాయిద్యములతో నగర సంకీర్తన రామ భజన చేస్తూ ఉన్నప్పుడు ప్రతి ఇంటి దగ్గర టెంకాయలు కొడుతూ ఉంటే శ్రీరామనవమి పండుగ జరుపుకున్నట్లుగా ఉందని రామ భక్తులు వారి అనుభవాలు తెలియజేశారు. అదేవిధంగా కరసేవకులు వారు పడ్డ అగచాట్లు ఇబ్బందుల గురించి వింటున్నప్పుడు కొందరు భాగో ద్వేదానికి గురై ఆనంద భాష్పాలు కార్చారు, 34 రోజులపాటు జైల్లో ఉండి తిండి తిప్పలు లేక ఎక్కడబడితే అక్కడ పండుకొని పోలీసుల లాఠీలో దెబ్బలు తిని కండ్ల ముందు ప్రాణాలు కోల్పోయిన వారిని చూసి చలించిపోయిన హృదయాలతో రామకార్యం కోసం చనిపోయిన పర్వాలేదని అధైర్య పడకుండా ముందుకు సాగిన బిలకల గూడూరు కరిమద్దెల కరసేవకుల యొక్క ప్రేరణ ముందు ఎవరైనా శిరస్సు వంచి నమస్కరించాల్సిందే వారి పాదాలను నమస్కరించి రాంప్రసాద్ మాట్లాడుతూ వారు కరాసేవ చేసిన కారణంగా అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కోసం చేసిన చాలామంది ప్రతిజ్ఞలను తీర్చిన వారు అయినారని వారు ఆనందాన్ని తెలియజేశారు. డాక్టర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ ప్రతిరోజు కరసేవకులను అయోధ్యకు పంపించే ప్రయత్నంలో డాక్టర్ ఉదయ శంకర్ మేడ మురళి రామేశ్వర ప్రసాద్ కటకం నారాయణ కపిల ఆంజనేయులు ప్రతి దినం గ్రామాలను సందర్శించి అయోధ్యకరసేవకులను పంపించడంలో వారి యొక్క ప్రేరణ మరువరానటువంటిదని ఆ ప్రేరణ ఆధారంగానే వేలాది లక్షలాదిమంది సేవకులు కలంకిత కట్టడాన్ని కూల్చేయడానికి దోహదపడినదని వారు తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ కమ్మయ్యగారు డాక్టర్ నెట్ల మహేశ్వర రెడ్డి, మధు,పి.లింగస్వామి,సుంకి రెడ్డి,రామ్ భూపాల్ రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కృష్ణా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, దామోదర్, మధు భాస్కర్ రెడ్డి, ఓంకార స్వామి, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరసేవకులకు 8 మందికి డాక్టర్ ఉదయ్ శంకర్ డాక్టర్ నెట్ల మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించి వారికి నూతన వస్త్రములను బహుకరించడం జరిగింది.



## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన సి జి ఆర్ ట్రస్ట్ అధినేత చిమ్మల గోవర్ధన్ రెడ్డి



**పటాన్చెరు జనవరి 19 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**–బీ

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో నిరుపేదలకు అండదండలుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ నిరుపేదలకు ఆపద్బాంధవుగా కష్టం వచ్చిందంటే చాలు మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పించే వ్యక్తి ప్రజా సేవకుడు సి జి ఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఈరోజు పేదింటి ఆడపడుచు వివాహానికి తన వంతు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.మండల కేంద్రం గుమ్మడిదల చెందిన మైనార్టీ సోదరుడు సలీం కూతురు వివాహానికి .ఆర్థిక సహాయం అందజేశారు సహాయం అందుకున్న సలీం దంపతులు సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో సి జి ఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు చెన్నంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను తిరిగి బాధితునికి అప్పగింత : యస్.ఐ




**రామగిరి పెద్దపల్లి రామగిరి (జనవాహిని స్టాఫ్ రిపోర్ట్ రమేష్)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి, రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాగేపెల్లి గ్రామానికి చెందిన పోలు మధుకర్ దాదాపు 8 నెలల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్ పోయినది అని %జజు×=% పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసినారు. వారి యొక్క మొబైల్ ఫోన్ను ,(సాంసంగ్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. వాటిని వెంటనే ఈరోజు మొబైల్ ఫోన్ బాధితులను పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను %ఎవఱతీ% పోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ గారు తెలిపారు.

## నంద్యాలకు ఈనెల 21న పురందేశ్వరి రాక.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 19. జనవాహిణి న్యూస్.**

ఈనెల 21వ తారీఖున పురందేశ్వరి భారతీయ జనతా పార్టీ బూతు కన్వీనర్ శక్తి కేంద్రాల ఆధ్వర్యంలో నంద్యాలకు రావటం జరుగుతుంది. ఈ సమావేశం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసి వాల్ లైటింగ్ మొదలయ్యి ఇందులోనే కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరుగుతుంది. అధ్యక్షురాలు పురందేశ్వరి అవగాహన కార్యక్రమం రూపంలో బిజెపి పాంప్లెట్లను ఆవిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం తర్వాత సౌజన్య ఫంక్షన్ హాల్ నందు కార్యకర్తలతో నే కాక కేవలం పబ్లిక్ సర్వీస్ సే కాదు భూకన్వీనర్లు శక్తి కన్వీనర్లు లతో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు అసెంబ్లీ కన్వీనర్లు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు జిల్లా కార్యకర్తలు అందరితో సమావేశం ఏర్పాటు అవుతుంది. కావున ఉన్నతాధికారులు బిజెపి అభిమానులు ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఊరూరా జెండా పండుగ

**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జనవరి:19**



ఈ రోజు బషీరాబాద్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో తాండూర్ శాసన సభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరియటించడం జరిగింది ఊరూరా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు త్వరలోనే అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవదని అన్నారు.అలాగే బషీరాబాద్ మండలంలోని అల్లాపూర్ బి గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సీనియర్ నాయకులు,యువకులు బి.రవి. బి.సుదర్శన్, యూత్ ప్రభంజనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ నిర్వహణ ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు సహకరించాలి

**- ఓటరు నమోదు కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్**

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (జన వాహిని న్యూస్): రాబోవు పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ, ఓటర్ నమోదు, సవరణలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలను రాజకీయ పార్టీల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సహకరించాలని కోరారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలతో ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అలాగే స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురితమైనందున ఇందులో ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియపరచాలన్నారు. మార్పులు చేర్పులు, షిఫ్టింగులు, ఓటరు నమోదుకు ఫామ్ 6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకోనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ ప్రతినిధులను కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు యోగివేమన జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్.





నంద్యాల ప్రతినిధి. జనవరి 19. జనవాహిణి న్యూస్.

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ ఆద్వర్యంలో యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేమన ప్రజాకవి,సంఘసంస్కర్త. "విశ్వదాభిరామ వినురవేమ"అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగు వారికి సుపరిచితాలు. వేమన ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లా,గండికోటలో జన్మించాడు వేమన సుమారు 1367-1478 మధ్య కాలములో జీవించాడు. యోగి వేమనగా తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు ప్రసిద్ధి చెందిన కవి. అతని కవితలు సరళమైన భాష మరియు స్థానిక యాసలను ఉపయోగించడం కోసం ప్రసిద్ధి చెందాయి. వారు యోగా,జ్ఞానం మరియు నైతికత విషయాలను చర్చిస్తారు. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి,ప్రజల్ని మెప్పించాడు. తన అద్భుతమైన కవిత్వంలో అనంతమైన విలువ గల సలహాలు,సూచనలు,విలువలు,తెలుగు సంగతులు తన కవితలు పద్యాలలో పొందుపరచాడు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక ంచైతన్యం వేమన పద్యాల లక్షణం.వేమన స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు,మతం పేరిట జరుగుతున్న దోపిడీలు,విగ్రహారాధనను నిరసించడం,దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో,చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా వివరించాడని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## కమలాపురంలో జరిగిన రా కదలిరా తెలుగుదేశం పిలుస్తుంది సభా వేదిక పైన కడప జిల్లా రాజపాలెం మండలం అబ్జర్వర్ సీనియర్ న్యాయవాది టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి.



_ నంద్యాల ప్రతినిధి. జనవరి 19. జనవాహిణి న్యూస్.


కడప జిల్లా కమలాపురంలో లక్షలాదిమందితో జరిగిన బహిరంగ సభ తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమంలో లక్షల మంది తెలుగు సైన్యం పెద్ద ఎత్తున కడప జిల్లా నుంచి తరలివచ్చి బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభలో జాతీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకుడు కాబోయే మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు కోట్ల ఆంధ్రులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. నారా చంద్రబాబునాయుడు సైకో జగన్మోహన్ రెడ్డి పైన నిప్పులు చెరిగారు, రాష్ట్రాన్ని అధోగతి పాలు పట్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజా సంపదను దోచుకుని రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా సీనియర్ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజుపాలెం అబ్జర్వ్ తాతిరెడ్డి తులసీ రెడ్డి పాల్గొన్నారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పార్లమెంటు అధ్యక్షుడు లింగారెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు నంద్యాల వరదరాజు రెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణరెడ్డి, పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకుడు పార్థసారథి రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి మాట్లాడడం జరిగింది. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో నంద్యాల నుండి కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, బచ్చు నాగేశ్వరరెడ్డి, న్యాయవాది మల్లేశ్వర్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, హేమేశ్వర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, మరియు టి టి ఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు కమలాపురం సభలో పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీరు వ్యర్థం



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 19 మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని ముకర్లబాద్ గ్రామపంచాయతీ యందు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో సమీపంలో మిషన్ భగీరథ పైపులు లీకేజీ కావడంతో ఎక్కువగా నీరు వ్యర్థంగా పోతున్నది అయితే అటి నీరు ఆగడంతో లీకేజీ దగ్గర ఉండే మట్టి బురద మొత్తం పైపుల్లోకి చేరుకొని ఊర్లోకి సరఫరా అయ్యే నల్లాల ద్వారా వండు నీరు రావడం జరుగుతుంది ఇలాంటి పరిస్థితులు రాకుండా మిషన్ భగీరథ అధికారులు తక్షణమే స్పందించి ఇట్టి పనులను బాగు చేయాలని ఆయా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## శ్రీరామ విగ్రహప్రతిష్ట కొరకు సెలవు



జనవాహిని న్యూస్ రిపోర్ఢర్ జనవరి 19

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ గండీడు మండలాలపరిధిలోని ప్రతి పాఠశాలకు శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కొరకుఅయోధ్య లో రామ మందిరం నందు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 22-01-2024 సోమవారం రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని జిల్లా విద్యా వనరుల అధికారి(%ణజూ%) మరియు ఎంఈఓగారికి మండల యువజన సంఘాల సభ్యుల అభిప్రాయం మేరకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేణు గౌడ్ నర్సింలు మరియు యువజన సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.



నంద్యాల ప్రతినిధి. జనవరి 19. జనవాహిణి న్యూస్.

నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కార్యాలయంలో సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ అధ్యక్షతన సేవా కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరులో వ్యాపారవేత్తగా ఉన్న నంద్యాల వాసి గోళ్ల రాజేష్ సౌజన్యంతో 6 మంది దివ్యాంగ విద్యార్థులకు 20 వేల రూపాయల ఉపకార వేతనాలు పంపిణీ చేయడం జరిగింది. గత వారం రాజేశ్ సహకారంతో 20 మందికి చంక కర్రలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ఎంపీ వి.రమణయ్య, ఉపాధ్యక్షులు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం కొనసాగిస్తానని రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ రాజేష్ ను సంఘం తరఫున సత్కరించారు.

## మాదిరి ఎన్నికల నిర్వహన



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 19

ఈరోజు మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో మాదిరి ఎన్నికలు నిర్వించుకున్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారిగా విశాల్, ప్రధాన ఎన్నికల అధికారిగా రవి వ్యవహారించారు మొత్తం 380 ఓట్లు నమోదుఅయ్యాయి అందులో పాఠశాల లీడర్ గా %జ% గణేష్ 92 ఓట్ల తో ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానఉపాధ్యాయులు, రాజు నాయక్ మాట్లాడుతూ ఓటుహక్కు విలువను తెలియజేశారు, ప్రజాస్వామ్యంలో సమసమా నాత్వాన్ని ఓటుహక్కు ప్రసాదించిదని వివరించాడు ఈ కార్యక్రమం లో సోషల్ ఉపాధ్యాయులు ప్రభు . హుస్సేన్ . సత్తయ్య పాఠశాల ఉపాధ్యాయులు . విద్యార్థులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి భక్తుల పాదయాత్ర






సిద్ధిపేట:హుస్నాబాద్ (తౌటు దిలీప్ జనవహిణి రిపోర్టర్ )సర్వ మానవ సమానత్వాన్ని బోధించి అందరి దైవం ఒక్కరే అంటూ సమైక్యతను నెలకొల్పిన షిరిడి సాయిబాబా నామము జపిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా రాజంపాలెం ఆశ్రమం నుండి షిరిడి బయలుదేరుటకు భక్తులు పాదయాత్ర చేపట్టారు. 46 రోజులలో 1200 కిలోమీటర్లు ప్రయాణం చేసి షిరిడి చేరుకోవాలి. కాగా శనివారం భీమదేవరపల్లి మండలం రాంనగర్ తండా నుండి వెంకట రామారావు - శ్రీవిద్య సాయి భక్తులను రాత్రి హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డుకు ఆహ్వానించారు. సాయినాథుని స్మరణలో ప్రవచనములు పటించి బస చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భక్తులు హుస్నాబాద్ మార్కెట్ యార్డ్ నుండి పాదయాత్రగా అక్కన్నపేట చౌరస్తా, మల్లె చెట్టు చౌరస్తా నుండి బయలుదేరి హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామం చేరుకొని అక్కడ ఉన్న ఆర్యవైశ్య సత్రం లో బస చేస్తారు. ఈ పాదయాత్రలో వెంకట రామారావు శ్రీవిద్య దంపతులు షిరిడి సాయి భక్తులతో పాదయాత్రగా సిద్దిపేటకు చేరుకుంటారు.

# హుస్నాబాద్ పలు సమస్యలపై మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

-



సిద్ధిపేట:హుస్నాబాద్ ( జనవాహిని ప్రతినిధి దిలీప్)

శ్రీరాంసాగర్ వరద కాలువ గౌరవెల్లి రిజర్వాయర్, కెనాల్స్ నిర్మాణ పనులు నిలిచిపోయినందున యుద్ధప్రాతికగా పూర్తి చేయుటకు సరిపడు నిధులు మంజూరి చేయుట గురించి హుస్నాబాద్, భీందేవరపల్లి, గంగాధర, సిరిసిల్ల మెట్టప్రాంతాలు కరువు ప్రాంతాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగు, త్రాగునీరు అందించాలనే పోరాటం 1980 నుండి ప్రారంభించడం జరిగింది. ఆ ఉద్యమ ప్రాధాన్యతను గుర్తించిన కీ?శే? శ్రీమతి ఇందిరాగాంధీ జనగామాలో జరిగిన భారీ బహిరంగ సభలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుండి మధ్య కాలువ చేపట్టి మెట్టప్రాంతాలకు సాగునీరు అందించబడుతున్నదని ప్రకటించారు. ఆ తర్వాత శ్రీరాంసాగర్ వరద కాలువకు శంకుస్థాపన చేయబడినది. 2004లో కీ?శే? వై.యస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జలయజ్ఞాన్ని చేపట్టి వరద కాలువకు ఇందిరా కాలువగా నామకరణం చేశారు. శ్రీరాంసాగర్ వరద కాలువలో భాగంగా గౌరవెల్లి, గండిపల్లి, తోటపల్లి లిప్టు కెనాల్, కెనాల్స్‌కు 2007లో నేను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేయబడినది. అనివార్యంగా గత ప్రభుత్వం భూసేకరణ చేపట్టిన పిదప తోటపల్లి రిజర్వాయర్ రద్దు చేయబడిరది. తోటపల్లి రిజర్వాయర్ నుండి లిప్టు కెనాల్ పనులు 90 శాతం వరకు పూర్తికాబడి, మిగతా ఫిన్సింగ్ పనులు పెండిరగ్‌లో ఉన్నాయి. గత ముఖ్యమంత్రిగారే స్వయంగా వరద కాలువ పనులను ప్రాధాన్యతనిచ్చి వేగవంతంగా పూర్తిచేస్తామని హామి ఇచ్చి అమలు చేయలేదు.

కేసిఆర్ ప్రభుత్వంలో గౌరవెల్లి రిజర్వాయర్ సామర్థ్యాన్ని పెంచినందువలన అక్కడ కూడా దాదాపు 80శాతం పనులు పూర్తి అయినవి. గుడాటిపల్లి, తెనుగుపల్లి, ఇతర తండాలు ముంపుకు గురవుతున్నందున పునరావాస ప్యాకేజి క్రింద రైతులకు, ప్రజలకు చెల్లించాల్సిన డబ్బులు ఇప్పటికి పెండిరగ్‌లో ఉండటంతో పనులు నిలిచిపోయాయి. గత సంవత్సరం రిజర్వాయర్‌లో నీళ్ళు నిల్వచేస్తారని ఆశించినా, అమలుకాలేదు. గ్రామాలు ఖాళీ చేయలేక వేరే ప్రదేశానికి వెళ్లడానికి పూర్తిస్థాయిలో డబ్బులు రాన్నందున దిక్కుతొచని స్థితిలో వున్నారు. ముంపు గ్రామాల ప్రజలు దినదిన గండంగా బ్రతుకులు వెల్లదీస్తున్నారు. అలాగే గండిపల్లి రిజర్వాయర్ పనులు కేవలం 50శాతం వరకు మాత్రమే పూర్తి కావడం బాధాకరం. నిధుల లేమితో నిర్మాణపనులు నిలిచిపోయాయి. రిజర్వాయరు పనులను ఈ వేసవి కాలములో పూర్తి చేయబడినచో జూన్, జూల్కెలలో నీళ్లు నిల్వ చేసేకునే అవకాశమేర్పడుతుంది. గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్ల నుండి కెనాల్స్ కొద్ధి దూరం త్రవ్వబడ్డాయి. కేవలం 55 శాతం పూర్తి అయ్యాయి. వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్‌కు వెళ్ళాల్సిన కెనాల్ పనులకు ఇప్పటికి భూసేకరణ పూర్తికాలేదు. ఇంకాకొంతమందికి గౌరవెల్లి నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజి ఇవ్వవలసి ఉన్నది. తోటపల్లి రిజర్వాయర్ ఇందుర్తి నుండి భీందేవరపల్లి వరకు వెళ్లాల్సిన కెనాల్ పనులు 70శాతం మాత్రమే పూర్తి అయినవి. తిమ్మాపూర్ (ఎల్ఎండి), మానకొండూరు మండలాలలోని గ్రామాలకు సాగునీరు అందించడానికి కెనాల్స్ పనులు పెండిరగ్‌లో ఉండటముతో ప్రజలలో నిరాశ పెరిగిపోతున్నది. పైన పేర్కొన్న పనులకు ప్రధానంగా రిజర్వాయర్లు, కెనాల్స్, భూసేకరణకు సరిపడు నిధులు మంజూరి చేయాలి. మెట్టప్రాంతమైన చిగురుమామిడి, తిమ్మాపూర్, మనకొండూరు, కోహెడ, హుస్నాబాద్, భీందేవరపల్లి ప్రాంతాల గురించి మీకు అన్ని విషయాలు తెలిసినవే. తీవ్రమైన కరువు ప్రాంతాలు అయినందున శ్రీరాంసాగర్ వరద కాలువలో భాగంగా గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్‌లలో వచ్చే వర్షాకాలము నాటికైన నీళ్ళు నిల్వ చేసుకోవడానికి, అలాగే అన్ని ప్రాంతాలలో కెనాల్స్‌కు భూసేకరణకు, నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికగా పూర్తి కావడానికి ఇంజనీయర్ శాఖ అంచనాల ప్రకారం తక్షణమే సరిపడు నిధులను మంజూరి చేయాలని కోరుతున్నాను.

# నెల 29న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక....

## - ఈనెల 20వ ఎన్నిక తేదీన నోటిఫికేషన్ జారీ

## - ఈనెల 24న విద్యార్థుల తల్లిదండ్రుల ఓటర్ జాబితా విడుదల

## జిల్లా విద్యాధికారి రేణుకా దేవి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనవాహిని న్యూస్): జిల్లాలో ఎస్ఎంసి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ 20వ తారీకు నాడు ప్రతి పాఠశాలలో నోటీసు ఇవ్వడం జరుగుతుంది అంతేకాక అదే రోజు పాఠశాలలో ఉన్నటువంటి తల్లిదండ్రుల జాబితా కూడా నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుంది 22 -1- 2024 నాడు మరియు 23 -1 -20 24 నాడు తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి ఏమైనా ఉంటే పరిష్కరించడం జరుగుతుంది 24-1- 2024 బుధవారం నాడు ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక కొరకు తల్లిదండ్రుల తుది జాబితా ఖరారు చేసి అట్టి జాబితాను పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుంది. 29- 1 -2024 నాడు ఎస్ఎంసి సభ్యుల ఎన్నిక ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు తరువాత అదే రోజు మధ్యాహ్నం 1:30 కి ఎస్ఎంసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారు ఈ విధంగా ఎన్నికైన ఎస్ఎంసి మెంబర్స్ యొక్క మొదటి సమావేశాన్ని 29-1-2024 నాడు మధ్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు నిర్వహిస్తారు . అయితే ఇట్టి ఎన్నికల్లో ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున తల్లిదండ్రులను ఎన్నుకుంటారు . ఈ ముగ్గురిలో ఇద్దరు మహిళలు కచ్చితంగా ఉండాలి. ఈ విధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులకు గాను 15 మందిని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుండి ఏడు తరగతులకు గాను 21 మందిని అదేవిధంగా హై స్కూల్ కి సంబంధించి 6 నుండి 8 తరగతిలో గాను 9 మందిని మెంబర్స్ గా ఎన్నుకుంటారు. వీరిలో నుండే చైర్మన్, వైస్ చైర్మన్ గా ఎన్నుకుంటారు. .ప్రధానోపాధ్యాయులకు ఎం.ఈ.ఓ లకు ఎం .ఎన్ .ఓ లకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం. లకు అందరికీ జిల్లాలో ఉన్నటువంటి ప్రధానోపాధ్యాయులు అందరికీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది 29వ తారీఖు నాడు ఎన్నికైన సజావుగా నిర్వహించి 30 వ తారీఖు నాడు అట్టి లిస్టులను డీఈఓ ఆఫీసుకు అందించాలని డి ఈ ఓ రేణుకా దేవి సూచించారు

# ఓటరు నమోదు కోసం రెండు రోజులు స్పెషల్ డ్రైవ్

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (జన వాహిని న్యూస్):రాబోవు పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ, ఓటర్ నమోదు, సవరణలుపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలను రాజకీయ పార్టీల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు ఎన్నికలలో సహకరించాలని కోరారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలతో ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అలాగే స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రకటించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురితమైనందున ఇందులో ఏమైనా అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియపరచాలన్నారు. మార్పులు చేర్పులు, షిఫ్టింగులు, ఓటరు నమోదుకు ఫామ్ 6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకోనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని రాజకీయ ప్రతినిధులను కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరూరా జెండా పండుగ



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జనవరి:19**

**ఈ రోజు బషీరాబాద్ మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో తాండూర్ శాసన సభ్యులు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరియటించడం జరిగింది ఊరూరా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు త్వరలోనే అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందవదని అన్నారు.అలాగే బషీరాబాద్ మండలంలోని అల్లాపూర్ బి గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సీనియర్ నాయకులు,యువకులు బి.రవి. బి.సుదర్శన్, యూత్ ప్రభంజనం శ్రీను తదితరులు పాల్గొన్నారు.**

**చేయవలసిందిగా కోరారు.**

# షిరిడి సాయి భక్తుల పాదయాత్ర



సిద్ధిపేట:హుస్నాబాద్ (తౌటు దిలీప్ జనవహిణి రిపోర్టర్ )సర్వ మానవ సమానత్వాన్ని బోధించి అందరి దైవం ఒక్కరే అంటూ సమైక్యతను నెలకొల్పిన షిరిడి సాయిబాబా నామము జపిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు

# ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు



జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19 మహబూబ్నగర్ జిల్లలోనేడు మహమ్మదాబాద్ మండల పరిధిలోని వెంకట్ రెడ్డి పల్లిలో భజన భక్తుల ఆధ్వర్యంలో గడప గడపకు శ్రీరాముని అక్షింతలు పంచడం జరిగింది .అయోధ్య శ్రీరామ జన్మ భూమి మందిరానికి సంబంధించి, 500 సంవత్సరాల చరిత్ర హిందువులతో పాటుగా ప్రపంచ ప్రజలు తెలుసుకోవలసిన వాస్తవాలు హిందు సమాజనికి ఎంతైనా ఉంది హిందు సనాతన ధర్మం దురించి ప్రతి హిందు గమనించాలి.

కొన్ని రాజకీయ పార్టీలు,కుహనా మేధావులు కుమ్మక్కై,పాఠ్య పుస్తకాలతో సహా చరిత్రను వక్రీకరించి ప్రపంచాన్ని చీకట్లో పెట్టారు. హిందూ సమాజం చైతన్యమై గత కొంతకాలం నుండి అసలు నిజాలు తెలిసి పోతున్నాయి. వందలాది సంవత్సరాలుగా, వేలాదిగా హిందువులు చేసిన త్యాగాలు, న్యాయ పోరాటాల ఫలితంగా,ఎట్టకేలకు అయోధ్య రామ జన్మ భూమి హిందువులకు దక్కింది.అయితే ఈనెల జనవరి 22 న, బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శుభ సందర్భంగా, అసలైన చరిత్రను తెలుసుకుందాం అని గ్రామస్తులు యువజన సంఘాలు తెలపడం జరిగింది.

# మాదిరి ఎన్నికల నిర్వహన



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 19

ఈరోజు మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో మాదిరి ఎన్నికలు నిర్వించుకున్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారిగా విశాల్, ప్రధాన ఎన్నికల అధికారిగా రవి వ్యవహారించారు మొత్తం 380 ఓట్లు నమోదుఅయ్యాయి అందులో పాఠశాల లీడర్ గా %జ% గణేష్ 92 ఓట్ల తో ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానఉపాధ్యాయులు, రాజు నాయక్ మాట్లాడుతూ ఓటుహక్కు విలువను తెలియజేశారు, ప్రజాస్వామ్యంలో సమసమా నాత్వాన్ని ఓటుహక్కు ప్రసాదించిదని వివరించాడు ఈ కార్యక్రమం లో సోషల్ ఉపాధ్యాయులు ప్రభు . హుస్సేన్ . సత్తయ్య పాఠశాల ఉపాధ్యాయులు . విద్యార్థులు పాల్గొన్నారు.

## - ఘనంగా సన్మానించిన సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు

**పటాన్చెరు జనవరి 19 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**


బీతెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షురాలు గా ఎన్నికైన గోదావరి అంజి రెడ్డి ని సంగారెడ్డి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం నా మీద నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక చేసిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం సాయి నగర్ కాలనీలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, సంగారెడ్డి కన్వీనర్ పోచారం రాములు, జహీరాబాద్ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, నారాయణఖేడ్ కన్వీనర్ రజనీకాంత్, ఆందోల్ కన్వీనర్ చంద్రశేఖర్, బిజెపి సీనియర్ నాయకులు అనంతరావు కులకర్ణి, వంగేటి ప్రతాప్ రెడ్డి, ముత్తిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యరావు, సంగారెడ్డి సంగారెడ్డి యువ మోచా అధ్యక్షులు పవన్, కౌన్సిలర్ నాగరాజు, వాసు, పటాన్చెరు టౌన్ అధ్యక్షులు నరేష్, భారతి నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు నందా రెడ్డి, మాజీ సూపర్డెంట్ డాక్టర్ రాజు గౌడ్, మల్లేష్, వెంకటేష్, సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోచ మాజీ అధ్యక్షులు కిష్టయ్య, లక్ష్మణ్, రామచంద్రపురం పట్టణ యువమోచా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్,



రామచంద్రపురం పట్టణ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు బసమ్మ, భారతి నగర్ డివిజన్ ఉపాధ్యక్షురాలు గీత, కనకరాజు, రాములు, భూపాల్ రెడ్డి, రాజు, జైపాల్ రెడ్డి, పెంట రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, మహేష్, చిలుకా రాము, కృష్ణారెడ్డి, రామచంద్రపురం పట్టణ ప్రధాన కార్యదర్శి బలరాం, సాయికృష్ణ, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గణతంత్ర వేడుకలకు పంతులు తండా యువతి ఎంపిక

**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19**



ఈ నెల 26న ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు మండలంలోని కొండాపూర్ శివారు పంతులు తండాకు చెందిన ఇస్లావత్ స్వప్న ఎంపికైనట్లు దూలిమిట్ట మండల టి ఆర్ ఎస్ పార్టి అద్యక్షులు మంద యాదగిరి శుక్రవారం విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఐ టి బి పి పోలిస్ ఫోర్స్ ద్వార ఈ ఎంపిక జరిగిందన్నారు. 2021లో ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఉత్తరఖండాలో 7వ వహినిలో పోస్ టిడ్ ఐ ఉంది. ఇండియా,నేపాల్ బార్డర్ లో విధులు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.

## కొడంగల్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### 50 ఎకరాల స్థల సేకరణ
### వంద పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతిని ధి జనవరి 19 (జనవాహిని న్యూస్):** కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి సంబంధిత అధికారులందరూ అవసరమైన ప్రతిపాదనలను సోమవారం వరకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిపై శాఖల వారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి పరిచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆసుపత్రికి వాటర్ ప్లాంట్, రెండు అంబులెన్సులు, జనరేటర్ తో పాటు అవసరమైన సిబ్బంది కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న డయాలసిస్ సెంటర్ ను అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. రోడ్లు మరియు భవనాల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా అవసరమైన సింగిల్ డబుల్ రోడ్లతో పాటు జిపి బిల్డింగ్స్, కమ్యూనిటీ హాల్స్, వంతెనలు, అతిథి గృహం కొరకు ప్రతిపాదనను సిద్ధం చేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు, కళాశాలల భవనాల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ ద్వారా వ్యవసాయం మరియు డొమెస్టిక్ అవసరాల మేరకు అవసరం మేరకు కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా కొడంగల్ నియోజకవర్గానికి అవసరమైన సాగు త్రాగు నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా రిసర్చ్ సెంటర్ ఏర్పాటుకు 50 ఎకరాల స్థల సేకరణ వారం రోజులలో జరగాలని అన్నారు. పశుసంవర్ధక శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించిన డిప్లొమా కళాశాల ఏర్పాటుకు నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో జిల్లా స్థాయి తరహాలో అభివృద్ధి పరిచేందుకు అన్ని ప్రతిపాదనలను సిద్ధం చేసి కడ ప్రత్యేక అధికారికి సోమవారం వరకు అందజేయాలని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో పనిచేసే అధికారులందరూ పూర్తి బాధ్యతతో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేసోజు భరత్ బాబును సన్మానించిన లోకేష్ యాదవ్



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19**

ఖమ్మం ప్రశాంతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కేసోజు భరత్ బాబును సన్మానించిన టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ ఖమ్మంలో అత్యాధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించినందుకు భరత బాబును అభినందించారు వైద్య వృత్తి వ్యాపార లాభాపేక్ష అనే ధోరణి కాకుండా పేద ప్రజలకు ఎంతోమందికి ఉచితంగా వైద్యం అందించిన మంచి మనసున్న మనిషి అని కొనియాడారుకరోనా టైంలో ఖమ్మంలో ఎంతో మందికి వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడిన మంచి మనసున్న డాక్టర్ అన్నారు.

హాస్పిటల్ కు పేషెంట్ వస్తే మనిషికి ముందుగా వైద్యం కాకుండా రోగి మనసుతో మాట్లాడి అతని రోగం తగ్గించగల మహిమాన్విత వైద్యుడు భరత్ బాబు అని కొనియాడారు.వైద్యం కూడా అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజల డాక్టర్ గా పేరుపొంది. శుక్రవారం. ఖమ్మం జిల్లాలోనే ప్రఖ్యాత డాక్టర్ గా కొనసాగుతున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ ఎంతో అభివృద్ధి చెంది పేరు ప్రఖ్యాతలు రావాలని కోరుతూ. అత్యంత ఆప్తులు అత్యాధునిక సదుపాయాలతో ఇంత పెద్ద హాస్పిటల్ కట్టడాన్ని సంతోషిస్తూ శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి హృదయపూర్వకంగా అభినందించారు.

## యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనవాహిని న్యూస్):** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా 18 - 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వీ.సీ అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 20 , 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6 , 7 , 8 దరఖాస్తు ఫారాలతో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకొని డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను, సిమిలర్ ఫోటో ఎంట్రీ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీ ఓటర్లను గుర్తించడం జరిగిందని, అలాంటి వారికి నోటీసులు పంపించి ఓటరు జాబితా నుండి అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తుది జాబితాలో ఏ ఒక్క డూప్లికేట్ పేరు ఉండకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని సూచించారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల కోసం వెంటనే ప్రింటింగ్ కోసం సమగ్ర వివరాలతో జాబితాను పంపించాలని ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా నివాస ప్రాంతానికి రెండు కిలోమీటర్లకు పైబడి దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే, వాటి వివరాలు తెలియజేయాలని సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25 న విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, శ్రీనివాస రావు ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి ఖమ్మం దేవదాయ శాఖ కమీషనర్ కి లేఖ.



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19**

మహబుబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి జూలూరుపాడు, ఏన్కూరు, సుజాత నగర్, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, సింగరేణి, టేకులపల్లి, అశ్వాపురం, గంగారం, కొత్తగూడ, బయ్యారం, గార్ల బయ్యారం, తదితర మండలాలకు సంబంధించి గిరిజన పూజారులకు నెలసరి వేతనాలకు సంబంధిచి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషన్ నుండి ఖమ్మం దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కి లేఖ రావడం జరిగింది. శుక్రవారం అట్టి కాపిని మద్దిశెట్టి సామెలు టేకులపల్లి మండల గిరిజన పూజారులకు ఇవ్వడం జరిగింది.

గుగులోత్ రమేష్ నాయక్

# నమ్మించి వివాహిత మహిళను హత్య చేశాడు...

- అక్రమ సంబంధమే హత్యకు కారణం
- నిందితుడు అరెస్ట్.. నగలు స్వాధీనం
- వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 19 (జనవాహిని న్యూస్):** వివాహిత మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానముతో మహిళను నమ్మించి బాబురావు అనే నిందితుడు దారుణంగా హత్య చేసి శవాన్ని గుర్తించకుండా దహనం చేసినట్లు వికారాబాద్ కోటిరెడ్డి విలేకరులకు తెలియజేశారు మొదటగా గుర్తు తెలియని మహిళ శవం లభించినట్లు కేసు నమోదు చేసి ఐదు బృందాలతో దర్యాప్తు చేసి మహిళ హత్య కేసు చేదించినట్లు తెలియజేశారు ఈ కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయిపులిమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి ద్వారా తెలిసిన విషయం వారి గ్రామ శివారులలో ఒక చిన్న కాలువలో ఒక గుర్తు తెలియని ఆడ మనిషి శవము సగం కాలి ఉన్నది అని సమాచారం రాగానే వెంటనే వికారాబాద్ పోలీస్ వారు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసును లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఛేదించాలి అని వికారాబాద్ డి.ఎస్.పి నర్సింహులు కి ఆదేశాలిస్తూ డి.ఎస్. పి ఆధ్వర్యంలో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను,మోమిన్ పేట్ సీఐ ఆంజనేయులు , నవాబ్ పేట్ ఎస్సై భరత్ భూషణ్ , ధరూర్ ఎస్సై సంతోష్ కుమార్, మర్పల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మరియు ఐటి సెల్ అధికారులతో 4,5 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఇట్టి విషయం పైన దర్యాప్తు మొదలు పెట్టడం జరిగింది.ఇట్టి దర్యాప్తు లో భాగంగా టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఆధారాలు సేకరించి వాటిని విశ్లేషిస్తూ,వివిధ పోలీస్ స్టేషన్ లకు గుర్తు తెలియని మహిళలకు సంబంధించిన దొరికిన ఆధారాలతో లుక్ అవుట్ నోటీసులను పంపించడం జరిగింది. అన్ని బృందాల నుండి ఇట్టి కేసుపైన ముమ్మరంగా కేసు పరిశోధన చేస్తున్నా క్రమం లో తేదీ 17.01.2024 నాడు చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఒక ఆడ మనిషి మిస్సింగ్ కేసు ను గుర్తించడం జరిగింది. అట్టి కేసు యొక్క వివరాలు తీసుకోని తప్పిపోయిన మహిళ వివరాలు, గుర్తుతెలియని మహిళ శవము యొక్క వివరాలు పరిశీలించి మృతురాలి కుటుంబీకులతో చర్చించగా తెలిసినది ఏమనగా అట్టి తప్పిపోయిన మహిళనే ఈ గుర్తు తెలియని మహిళ శవము అని నిర్ధారించుకోవడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా మృతురాలు యొక్క కుటుంబీకుల భయానాల ఆధారంగా మృతురాలు అవుసుపల్లి బాబు అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుని తరచూ ఫోన్లో మాట్లాడి కలుసుకునేది అని తెలిసినది. అవుసుపల్లి బాబు గురించి వెతకగా 18.01.2024 రాత్రి తన ఇంటి దగ్గర అదుపులోకి తీసుకొని విచారించగ నేరస్థుడు మృతురాలతో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అప్పుడప్పుడు ఆమెకు డబ్బులు ఇచ్చేవాడు. నేరస్తుడు మృతురాలకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా మృతురాలు ఇవ్వకపోవడంతో మరియు మృతురాలు వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకుంది అని అనుమానంతో మృతురాలను చంపుటకు నిర్ణయించుకున్నాడుఅందుకుగాను నేరస్తుడైన అవుసుపల్లి బాబు మృతురాలు ఎర్రోళ్ల అనుసూజను మాయ మాటలు చెప్పి పులమద్ది గ్రామ శివారులోకి తీసుకువచ్చి మద్యం తాపీ తను వేరే వాళ్ళతో అక్రమ సంబంధం పెట్టుకుంది అని అనుమానించి ఆమెతో గొడవకు దిగి ఆమె ముఖంపై పిడిగుద్దులు గుద్ది తరువాత ఆమె చీర కొంగు తో మెడకు బిగించి హత్య చేసినాడు. ఆమె చనిపోయింది అని నిర్ధారించుకొని పక్కన ఉన్న చిన్న కాలువలోకి దొబ్బి ఎవరూ గుర్తుపట్టకుండా ఉండుటకు ఆమె ముఖంపై చీర కప్పి తన వెంట తెచ్చుకున్న అగ్గిపెట్టతో అంటించి మృతదేహన్ని కాల్చి అక్కడి నుండి పారిపోయినాడు అని తెలపడం జరిగింది. ఇట్టి విషయం పైన పోలీస్ అధికారులు ఆవుసులపల్లి బాబు చెప్పిన విషయాలను టెక్నీకల్ మరియు సీసీటీవీ ల ద్వారా సేకరించిన ఆధారాలను పరిశీలించి, అతని దగ్గర మహిళకు సంబందించిన పలు వస్తువులు దొరకడం వలన మరియు %జతీఅఎవ ంఎవఅవ తీవఏశీఅర్తీబఝఆశీఅ% చేసి ఆవుసులపల్లి బాబు నే ఇట్టి నేరాన్ని చేసాడు అని నిర్ధారించుకోవడం జరిగింది. నేరస్థుని పైన క్రైమ్ నెంబర్ 277/2016 పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మర్డర్ కేసు కూడా నమోదు చేయడం జరిగింది. అప్పటి నుండి అవుసుపల్లి బాబు తన పేరును,చిరునామా మార్చుకుంటూ తిరుగుతున్నాడు. జిల్లా ప్రజలు కుడా తమ జీవన ప్రయాణం లో తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే జీవించాలని, చుట్టూ ప్రక్కల ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని ఎల్లప్పుడు జిల్లా పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలియజేయడం జరుగుతుంది.

## కోటి రూపాయల వ్యయంతో పునర్నిర్మించిన సబ్ కలెక్టర్ బంగ్లాను ప్రారంభించిన రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 19. జనవాహిణి న్యూస్.**

నంద్యాల పట్టణం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ సమీపంలో కోటి రూపాయలతో పునర్ నిర్మించిన సబ్ కలెక్టర్ బంగ్లాను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఘనంగా ప్రారంభించారు. నంద్యాలలో గత ఎన్నో సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉన్న సబ్ కలెక్టర్ బంగ్లాకు పునర్ వైభవం తీసుకురావడం సంతోషంగా ఉందని,శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేసి చూపెడుతున్నామని,ప్రతిపక్షాలు నేడు జరిగిన,జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూడాలని,వాస్తవాలను గ్రహించాలని,అనవసర అసత్యపు ప్రచారాలు మానుకోవాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి,ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా,రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి,రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్,నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా,నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,డీఆర్ ఓ పుల్లయ్య, ఆర్ అండ్ బీ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 1896వ సంవత్సరంలో నిర్మించిన అత్యంత పురాతనమైన సబ్ కలెక్టర్ బంగ్లా శిథిలావస్థకు చేరుకొన్నదని,నిరుపయోగంగా ఉన్న ఈ బంగ్లాకు పూర్వ వైభవం తీసుకురావాలన్న సంకల్పంతో కేవలం కోటి రూపాయల నిధులతో తిరిగి అన్ని హంగులతో నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జమ్మలమడుగు జాతీయ రహదారి,డోన్ జాతీయ రహదారి,కర్నూలులో 131 కోట్లతో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణం,జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ నిర్మాణం, కర్నూలు నగరంలో రోడ్లులు,సిల్వర్ జూబిలీ కళాశాలలో అద్భుతమైన భవనాల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చెప్పవచ్చున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆర్ అండ్ బీ శాఖ,ఆర్కిటెక్ విభాగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ శాఖ ద్వారా అద్భుతమైన నిర్మాణాలను చేపడుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. సబ్ కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ,జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న సబ్ కలెక్టర్ బంగ్లాకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఆర్థికంగా నిధులను మంజూరు చేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డికి నంద్యాల జిల్లా తరుపున ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని,ప్రతి పక్షనాయకులు అభివృద్ధి జరగడంలేదని విమర్శలు చేస్తున్నారని అటువంటి వారు నేడు చేపట్టిన సబ్ కలెక్టర్ బంగ్లా,మెడికల్ కళాశాల,హాస్పెటల్లో ఇటీవల ప్రారంభించిన బాలల సత్వర వైద్య సేవా కేంద్రం,అనేక కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలన్నారు. అభివృద్ధి జరుగలేదని మాట్లాడే వారికి తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శంగా,సాక్షాలుగా నిలిచాయన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడతామని తెలిపారు. మీడియా ప్రజల పక్షాన నిలిచి నిజానిజాలను తెలుసుకొని వాస్తవాలను ప్రజల ముందుంచాలని,కొన్ని పత్రికలు, చానల్స్ లేనివాటిని చూపెడుతున్నారని,ఇది సరికాదని మంత్రి మీడియాను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి,కౌన్సిలర్ అనురాధ,మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి,డీఆర్డీఏ పీడీ శ్రీధర్రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు,కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.

## గడపగడపకు శ్రీరాముని అక్షింతలు

**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19**

మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోఈరోజు శ్రీ రాముని అక్షింతలు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటమ్మ. కమ్మరి జనార్ధన్. మంగలి నరసింహులు. కేశవులు. వేణు గౌడ్ .ఊరటి అశోక్. ఎల్లయ్య గౌడ .బ్రహ్మం. ప్రశాంత్. చంద్రయ్య .వెంకటయ్య. నరేందర్. శశివర్ధన్ .భవాని ప్రసాద్ గౌడ్. విరాట్ తదితరులు పాల్గొన్నారు



## మున్సిపాలిటీల బడ్జెట్ ను వాస్తవికానికి అనుగునంగా తయారు చెయ్యాలి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19** శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మరియు చేర్యాల మున్సిపాలిటీల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలోని మున్సిపాలిటీల బడ్జెట్లను మరోసారి పరిపూర్ణంగా పరిశీలించి మున్సిపల్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లను సంప్రదించి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి వాస్తవికానికి అనుకూలంగా ఫిబ్రవరి మూడో వారంలో బడ్జెట్లను తయారు చేయాలని అన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధి తో పాటు పారిశుధ్యం, పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ గ్రీన్ బడ్జెట్ కూడా తయారు చేయాలని అన్నారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్నులను పూర్తిగా వసూలు చేయాలని, విద్యుత్ బిల్లులను చెల్లించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, మున్సిపల్ కమిషనర్లు, చేర్యాల మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డ్ ప్రధానం చేయాలి.

**బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు,అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు చింతనిప్పు కృష్ణచైతన్య .**



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19** స్వర్గీయ నందమూరి తారకరామారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డ్ ను ప్రధానం చేయాలనిబిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులుచింతనిప్పు కృష్ణచైతన్య డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలోని ఇల్లందు రోడ్డు లో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగాఎన్టీఆర్ విగ్రహం కు కృష్ణచైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడారు.సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన స్వర్గీయ ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయుడని అన్నారు.బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా నిలిచి.అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.

## యాచకులకు పేదలకు దుప్పట్లు బట్టలు పండ్లు పంపిణీ

**గణేష్ జన్మదినం సందర్భంగా నిరుపేదలను ఆదరించడం అభినందనీయం**

**పి డి ఎస్ ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్**



**జనవాహిని న్యూస్ ప్రతినిధి జనవరి 19** పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యాచకులకు,పేదవారికి, వికలాంగులకు దుప్పట్లు బట్టలు పండ్లు పంపిణీ చేశారు బాధావత్ గణేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది.నేటి యువత పుట్టినరోజులను అల్లరి ఆట పాటలతో కాకుండా చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని వృధా ఖర్చులు పెడుతున్నారని అలా కాకుండా ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు,పెళ్లి రోజులను తమకు తోచినంతలో నిరుపేదలకు సాటి మనుషులకు సహాయం చేయడం అలవర్చుకోవాలని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు పేర్కొన్నారు.ఈ రీతిగా సేవ చేయుటకు సహాయ సహకారాలు అందించిన బాదావత్ గణేష్ ను అభినందిస్తూ దీర్ఘాయుష్షు కలిగి సమాజంలో ఒక ఉన్నతమైన యువతకు ఆదర్శంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ నజ్జు, హర్షత్, బనిశెట్టి సత్యనారాయణ, హరి ,గఫార్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

జనవాహిణి
ప్రతిక్షణం ప్రజలపక్షం

# సినిమా వార్తలు



## పుష్ప-2 కూడా అదుర్స్ ఎక్కడా తగ్గేది లేదన్న రష్మిక

పుష్ప-2 కూడా తగ్గేదే అన్న లెవల్లో ఉంటుందని హీరియన్ రష్మిక మందన్నా అంటునారు. ఇండియన్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న 'పుష్ప2' కూడా ఒకటి. ఈ సినిమా కోసం వరల్డ్ వైడ్ సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి హీరోయిన్ రష్మిక మందన్న అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది. రష్మిక 'పుష్ప 2' షూటింగ్ తో బిజీ అయ్యింది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన 'పుష్ప: ది రైజ్' ఏ రేంజ్ లో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ మూవీ సక్సెస్ అవ్వడంతో దానికి సీక్వెల్ గా రాబోతున్న 'పుష్ప 2'పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మూవీ టీం కూడా అందుకు తగ్గట్లే ఎ÷-లాన్ చేస్తున్నారు. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెడెట్ తో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతోంది. రీసెంట్ గానే జాతర సాంగ్ ని షూట్ చేశారు. ప్రస్తుతం అల్లు అర్జున్ రష్మికలపై పలు కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలిసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ...పుష్ప2' విషయంలో ప్రామిస్ చేస్తున్నాను. ఇది చాలా పెద్ద సినిమా. మీ ఎంటర్టైన్మెంట్‌కు ఎలాంటి ఢోకా లేదు. మీ అంచనాలను రీచ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాం. తాజాగా నేను పుష్ప 2లో ఓ సాంగ్ షూట్ ను కంప్లీట్ చేశాను. సాంగ్ ఎంతో అద్భుతంగా వచ్చింది. ఇది ముగింపులేని కథ. ఈ చిత్రం ఎంతో ఆనందాన్ని పంచుతుంది. మంచి సినిమాను అందించేందుకు డైరెక్టర్ సుకుమార్ సార్ ఎంతగానో కష్టపడుతున్నారు. పుష్ప2లో నాపాత్ర మరింత ఆకట్టుకునేలా ఉంటుంది.. అంటూ ఓ ఆంగ్ల మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. దీంతో రష్మిక 'పుష్ప 2' గురించి చేసిన ఈ కామెంట్స్ సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లాయి. కాగా 'పుష్ప: ది రైజ్' లో అల్లు అర్జున్ నటనకు గాను నేషనల్ అవార్డు రావడంతో 'పుష్ప 2' మూవీని పాన్ వరల్డ్ లెవెల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్ని ప్రాంతీయ భాషలతో పాటు చైనా, జపాన్, రష్యా వంటి దేశాల్లోనూ విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## హన్సిక హీరోయిన్‌గా .. 105 మినిట్స్

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో బొమ్మక్ శివ నిర్మాతగా వస్తున్న సినిమా '105 మినిట్స్'. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడులైన మోషన్ పోస్టర్, థీమ్ సాంగ్ మంచి స్పందనను రాబట్టుకోగా.. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలో చేసిన పాత్ర గెటప్‌లోనే హన్సిక స్టేజ్ పైకి వచ్చి ఈ ట్రైలర్‌ని విడుదల చేయడం విశేషం. ఒకే పాత్రతో ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ప్రయోగాత్మక చిత్రంగా '105 మినిట్స్' సినిమా తెరకెక్కింది. జనవరి 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ట్రైలర్ విడుదల సందర్భంగా హీరోయిన్ హన్సిక మాట్లాడుతూ.. 105 మినిట్స్ సినిమా రిలీజ్ అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది పూర్తిగా ప్రయోగాత్మక చిత్రం. 34 నిమిషాల షాట్‌ని సింగిల్ టేక్‌లో చేయడం అనేది నాకు ఒక కొత్త అనుభవంలా అనిపించింది. 8 రోజులు రిహార్సల్స్ చేసిన షార్ట్ అది. ఇలాంటి ప్రయోగాలు సినిమాలో ఎన్నో ఉన్నాయి. ఈ మూవీకి నన్ను సెలెక్ట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. జనవరి 26న రిలీజ్ అవుతున్న మా సినిమాను ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. కో ప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ.. నిజంగా నిర్మాత బొమ్మక్ శివ గారికి ఎంతో గట్స్ ఉంటే గాని ఇలాంటి కంటెంట్ యాక్సెప్ట్ చేయడం కష్టం. ఇది ఒక మంచి కంటెంట్ ఉన్న థియేటర్ సినిమా. ప్రస్తుతం ఈ సినిమాని తెలుగులోనే వరల్డ్ వైడ్ రిలీజ్ చేసి తర్వాత డిఫరెంట్ లాంగ్వేజస్‌లో పాన్ ఇండియా లెవెల్‌లో తీసుకొస్తామని అన్నారు. దర్శకుడు రాజు దుస్సా మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా దర్శకత్వం వహిస్తున్న నన్ను నమ్మి, కంటెంట్‌ని నమ్మి ఈ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చిన నిర్మాత బొమ్మక్ శివ గారికి
త్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటిటిలోకి వచ్చేసిన సలార్ నెట్‌ఫ్లిక్స్‌లో నేటినుంచి స్ట్రీమింగ్

చాలా కాలం తర్వాత ప్రభాస్ ఖాతాలో మాస్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సినిమా సలార్. ఎన్నో అంచనాల మధ్య గతేడాది డిసెంబర్ 22న విడుదలైన ఈ మూవీ ఊహించని స్థాయిలో సెన్సేషన్ సృష్టించింది. బాహుబలి తర్వాత ఆ రేంజ్ హిట్ అందించిన మూవీ ఇదే కావడం విశేషం. ఈ సినిమా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తీసుకువస్తున్నారు మేకర్స్. ఫస్ట్ పార్ట్ విజయంతో.. ఇప్పుడు సెకండ్ పార్ట్ పై మరింత హైప్ పెరిగింది. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు థియేటర్లలో సంచలనం సృష్టించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. విడుదలైన నెల రోజుల్లోనే డిజిటల్ ప్లాట్ ఫాంలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని గతంలోనే అనౌన్స్ చేశారు మేకర్స్. కానీ రిలీజ్ డేట్ మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇక ఇప్పుడు స్ట్రీమింగ్ డేట్ ప్రకటించి ప్రేక్షకులకు సర్ ప్రైజ్ చేసింది నెట్ ఫ్లిక్స్. ఈ సినిమా జనవరి 20 నుంచే స్ట్రీమింగ్ కాబోతుందని తెలిపారు. అంటే మరికొన్ని గంటల్లో ఓటీటీలోకి రాబోతుంది. ఇప్పుడు అభిమానులు, ప్రేక్షకులు ఆనందపడుతున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఆ తర్వాత హిందీలో ఈ మూవీ రిలీజ్ అవుతుందని తెలుస్తోంది.



## అన్నపూరణి చిత్ర వివాదం

### క్షమాపణలు చెప్పిన నటి నయనతార



లేడీ సూపర్ స్టార్ నయనతార నటించిన 'అన్నపూరణి' సినిమాపై కొద్దిరోజులుగా వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీపై రాముడిని కించపరిచే విధంగా కొన్ని డైలాగ్స్ ఉన్నాయంటూ.. అలాగే లవ్ జిహాద్ ప్రోత్సహించేలా సినిమా ఉందంటూ దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చిత్రం హిందూవుల మనోభావాలను దెబ్బతీసిందని.. తక్షణమే ఈ చిత్రాన్ని ఓటీటీ నుంచి తొలగించి చిత్రయూనిట్ పై చర్యలు తీసుకోవాలంటూ శివసేన మాజీ నేత రమేష్ సోలంకి పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ అన్నపూరణి

చిత్రాన్ని తొలగించింది. ఈ క్రమంలో అన్నపూరణి వివాదం పై నటి నయనతార సపందిస్తూ... తాను.. తన టీమ్ ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోవడం లేదని..తన సినిమా పై నెలకొన్న వివాదం పై క్షమాపణలు తెలిపింది. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్ స్టాలో జై శ్రీరామ్ అంటూ నోట్ షేర్ చేసింది. జై శ్రీరాం.. గత కొన్ని రోజులుగా నా సినిమా అన్నపూరణి చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై బరువెక్కిన హృదయంతో ఈ ప్రకటన చేస్తున్నాను. అన్నపూరణి సినిమాను కేవలం కమర్షియల్ ఉద్దేశ్యంతో కాకుండా ప్రజల్లోకి మంచి ఆలోచనను తీసుకెళ్లే ప్రయత్నంగా చూశాం. దృఢ సంకల్పంతో పోరాడితే ఏదైనా సాధించవచ్చు అనే ఆలోచనతోనే ఈ సినిమాను చేశాం. కేవలం ఈ మూవీ ద్వారా సానుకూల సందేశాన్ని అందించాలని భావించాము.. కానీ మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచామని తెలిసింది. ఎవరి మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశం నాకు, నా టీంకు లేదు. దేవుడిపై ఎంతో నమ్మకంతో అన్ని ప్రార్థనా స్థలాలను సందర్శించే నేను ఉద్దేశపూర్వకంగా ఇలా చేసి ఉండను. అంతకు మించి మీ మనోభావాలను ఏ విధంగానైనా గాయపరిచి ఉంటే క్షమించండి. అంటూ పోస్ట్ చేశారు. తమిళనాడులోని బ్రహ్మణ కుటుంబానికి చెందిన అన్నపూరణి .. టాప్ చెఫ్ కావాలనే కలలు కంటుంది. కుటుంబీకులు వ్యతిరేకించినా.. కుటుంబానికి తెలియకుండానే చదువుకుంటుంది. కాలేజీలో నాన్ వెజ్ వండాలంటే సందేహించడంతో ఆమె స్నేహితుడు ఫర్హాన్ రాముడి గురించి ఓ డైలాగ్ చెబుతాడు. అయితే ఈ సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు ఆ డైలాగ్ ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఓటీటీలో తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి.